జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

✆ సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ శనివారం 1 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 180 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:39 ၊ సూర్యాస్తమయం: 6:28 చంద్రోదయం: 7:47 ၊ చంద్రాస్తమయం: 6:51 తిథి: బహుళ విదియ రా. 9:08 వరకు, తదుపరి తదియ నక్షత్రం: ధనిష్ఠ రా. 7:14 వరకు, తదుపరి శతభిషం యోగం: సౌభాగ్యం రా. 12:38 వరకు, తదుపరి శోభ కరణం: తైతిల ఉ. 8:45 వరకు, తదుపరి గరజి రా. 9:08 వరకు, తదుపరి వణిజ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# జల సిరులు..



## భారీ వర్షాలతో అలుగు పోస్తున్న చెరువులు

## ప్రాజెక్టుల్లో పెరుగుతున్న నీటిమట్టాలు

## ఆనందంలో అన్నదాతలు

## ఎస్సారెస్పీకి కొనసాగుతున్న వరద

## ప్రాజెక్టులోకి 61,111 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మోర్తాడ్/నిజాంసాగర్, జూలై 31: మూడ్రోజులు దంచి కొట్టిన వర్షాలు శుక్రవారం కాస్త శాంతించాయి. కరువు పరిస్థితులు దాపురించి ఆందోళనకు గురవుతున్న అన్నదాతలను భారీ వర్షాలు మురిపించాయి. మంగళవారం నుంచి గురువారం వరకు దంచికొట్టడంతో చెరువులు, కుంటల్లోకి కొత్త నీరు చేరింది. ఉమ్మడి జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టుల్లో నీటిమట్టం పెరుగుతున్నది. తరలి వస్తున్న జల సిరులు కొత్త ఆశలను మోసుకొస్తుండగా, రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిస్తున్నది.

**ఎస్సారెస్పీకి రెండ్రోజల్లోనే 8 టీఎంసీలు..**

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. గురువారం రాత్రి ఎస్సారెస్పీకి ఈ సంవత్సరంలోనే అత్యధిక వరద 76,224 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. అయితే, శుక్రవారం మధ్యాహ్నం తర్వాత ఇది కొద్దిగా తగ్గుముఖం పట్టింది. మరోవైపు, రెండ్రోజుల వ్యవధిలోనే ప్రాజెక్టులోకి దాదాపు 8 టీఎంసీల నీరు వచ్చి చేరింది. బుధవారం 15 టీఎంసీల మేర నీరుండగా, శుక్రవారం రాత్రి 9 గంటల సమయానికి 23.866 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువకు 300 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, 291క్యూసెక్కుల నీరు ఆవిరిరూపంలో వెళ్తుంది. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు (80.5 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 1070 అడుగులు(23. 866టీఎంసీలు)నీటి నిల్వ ఉన్నది. +వశీస్త్రతీఖుజూష్ట్రఉఎ =వటవతీవఅఎవ

**నిజాంసాగర్‌కు కొనసాగుతున్న వరద**

ఉమ్మడి జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. 4,642 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం1405.00 అడుగులు (17.80 టీఎంసీ)లకు గాను ప్రస్తుతం 1396.30 అడుగులు (7.84 టీఎంసీల) నీరు నిల్వ ఉంది.

**సింగితం మూడు గేట్ల ఎత్తివేత..**

నిజాంసాగర్ ఆయకట్టుకు అనుసంధానంగా ఉన్న మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది. ఎగువ నుంచి 661 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో మూడు వరద గేట్లను ఎత్తి, అంతే మొత్తంలో నిజాంసాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసారు. నీటి పారుదల శాఖ ఏఈఈలు అక్షయ్, సాకేత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కాశీనాథ్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నీటి విడుదలను ప్రారంభించారు.

# ఇస్రోజీవాడిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



ప్రజారోగ్య పరిరక్షణ, గ్రామ పారిశుధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జితేంద్ర రెడ్డి శుక్రవారం విస్తృతంగా సందర్శించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పరిస్థితులు, దోమల నివారణ చర్యలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.

ముందుగా గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు, చెత్త సేకరణ విధానం, పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన ఆయన వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా పరిశుభ్రతను కాపాడాలని అధికారులకు సూచించారు.



# రోడ్డు భద్రత - ట్రాఫిక్ నియమాలను పాటించాలని విద్యార్థులకు సూచన

సదాశివనగర్ మండల కేంద్రంలో ఉన్న కాశ్మీర్ టు కన్యాకుమారి ఎన్ హెచ్ 44 రోడ్డు సమీపంలో ఉన్న సదాశివనగర్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించామని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు. ఎస్సై పుష్పరాజ్. మాట్లాడుతూ ప్రతిరోజూ పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి ఇళ్లకు వెళ్లే సమయంలో జాతీయ రహదారిని దాటాల్సి వస్తుండడంతో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సదాశివనగర్ పోలీస్ సిబ్బంది నేషనల్ హైవే పెట్రోలింగ్ ఎస్సై మన్సూర్. కానిస్టేబుళ్లు ప్రమోద్ రెడ్డి. స్వామిరెడ్డి. మరియు ఇతర హైవే పెట్రోలింగ్ సిబ్బంది ప్రతిరోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ విద్యార్థుల ను సురక్షితంగా రోడ్డు దాటిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



# వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ప్రజల ప్రాణ భద్రతే తమ తొలి ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పష్టం చేశారు. వర్షాల ప్రభావాన్ని తెలుసుకునేందుకు శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు.

పట్టణంలో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అసౌకర్యం కలగకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రధాన రహదారిపై గత కొన్ని రోజులుగా నిలిచిన వర్షపు నీటిని తక్షణమే తొలగించాలని సూచించారు.



# బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ

## భారీ వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు





**కామారెడ్డి ప్రతినిధి జూలై 31 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చిన్న మల్లారెడ్డి గ్రామంలో పలుచోట్ల నివాస గృహాలు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల ఇళ్ల గోడలు పగిలిపోవడం, పైకప్పులు దెబ్బతినడం, వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామ జీపీఓ చిరంజీవి కలిసి దెబ్బతిన్న ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు.

బాధిత కుటుంబాలతో మాట్లాడి వర్షాల వల్ల ఎదురైన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి వద్ద నష్టం వివరాలను నమోదు చేసి, సంబంధిత అధికారులకు నివేదిక అందజేసి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం, గృహ మరమ్మతుల సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి గ్రామపంచాయతీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల సమయంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ, గ్రామంలో దెబ్బతిన్న ఇళ్ల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని, అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

గ్రామ జీపీఓ చిరంజీవి మాట్లాడుతూ, వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

గ్రామస్తులు కూడా అధికారుల తక్షణ స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం త్వరితగతిన నష్టపరిహారం మంజూరు చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.



# గన్నారం గ్రామంలో అంటరానితన నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

అంటరానితనం అమానుషం అంటరానితనం పాటించిన వారు శిక్షింపబడుతారు..

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ), జూలై 31:** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో పౌర హక్కుల పరిరక్షణ చట్టం--1955 ప్రకారం అంటరానితనం పాటించడం చట్టరీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కుల వివక్షకు సమాజంలో తావులేదని, ప్రతి ఒక్కరూ సాటి మానవుని పట్ల సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామరస్యం, సామాజిక న్యాయం విలువలను కాపాడుతూ సమసమాజ స్థాపనకు అందరూ సహకరించాలని కోరారు. అలాగే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తులపై వివక్ష చూపడం చట్టవిరుద్ధమని తెలిపారు. పౌర హక్కుల పరిరక్షణ చట్టం--1955 ప్రకారం అంటరానితనం పాటించినా, కుల వివక్షకు పాల్పడినా సంబంధిత నిబంధనల మేరకు చర్యలు తీసుకోబడతాయని, నేరం రుజువైతే ఆరు నెలల వరకు కారాగార శిక్ష లేదా రూ.500 వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని వివరించారు. ప్రజలంతా కుల, మత భేదాలకు అతీతంగా పరస్పర గౌరవం, సోదరభావంతో జీవిస్తూ సమాన హక్కులతో కూడిన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సుజాత శ్రీనివాస్. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ శంకర్. ఆనంద్ స్వామి తాసిల్దార్ బాలయ్య. ఎంపీడీవో అనంతరావు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి సుమలత. గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్. ఉప్ప సర్పంచ్ కుమ్మరి వెంకట్. ఎర్ర సాయిలు జాజుల నరసవ్వ. పందెన గంగ భూదేవి. బైకాన్ లావణ్య. గోదాల మమత. దొందడి గణేష్. కొయ్యల మంజుల. రాజేందర్. దోమకొండ మహేష్. టి సతీష్. ఎస్కే గౌస్. రాజేశ్వర్. ఎరుగు మోహన్ పంచాయతీ సెక్రటరీ కారోబార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# సకాలంలో ఓ నెగటివ్ రక్తం అందించి మహిళ ప్రాణాలను కాపాడిన ఆర్ఎస్ఐ సాయి ప్రసన్న






అత్యవసర వేళ మానవత్వాన్ని చాటిన పోలీసు అధికారి

అభినందించిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 31 (ప్రజా జ్యోతి)** మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ కామారెడ్డి జిల్లా రిజర్వ్డ్ ఆర్ఎస్ఐ సాయి ప్రసన్న అత్యవసర సమయంలో ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసి ఓ మహిళ ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చారు. ప్రజల రక్షణ బాధ్యతలను నిర్వర్తించే పోలీసు అధికారిగా విధులు నిర్వహిస్తూనే, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి వెంటనే స్పందించి రక్తదానం చేయడం పలువురి ప్రశంసలను అందుకుంటోంది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇందిర (22) అనే యువతికి శస్త్రచికిత్స నిమిత్తం అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరమైంది. అయితే ఈ అరుదైన రక్తగ్రూపు జిల్లాలోని పలు రక్తనిధి కేంద్రాల్లో అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చివరి ఆశగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించారు. సమాచారం అందుకున్న వెంటనే డాక్టర్ బాలు స్పందించి, రిజర్వ్డ్ ఆర్ఎస్ఐ సాయి ప్రసన్నను సంప్రదించారు. పరిస్థితి తీవ్రతను తెలుసుకున్న సాయి ప్రసన్న ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే రెయిన్బో రక్తనిధి కేంద్రానికి చేరుకుని ఓ నెగటివ్ రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేశారు. దీంతో బాధిత మహిళకు సకాలంలో రక్తం అందించి శస్త్రచికిత్సకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, మానవ సేవే మహోన్నత సేవ అనే భావనతో స్పందించిన ఆర్ఎస్ఐ సాయి ప్రసన్న సేవాభావం నిజంగా అభినందనీయమన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూనే సామాజిక బాధ్యతను గుర్తించి అత్యవసర సమయంలో రక్తదానం చేయడం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ నిరంతరం స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందిస్తూ ఎన్నో మంది ప్రాణాలను కాపాడేందుకు ఐవీఎఫ్ సేవాదళ్, రెడ్ క్రాస్ సంస్థలు నిరంతరం సేవలు అందిస్తున్నాయని, ప్రజలు కూడా అవసరమైన సమయంలో రక్తదాతలుగా ముందుకు వస్తే మరెంతో మంది జీవితాల్లో వెలుగు నింపవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సైఫ్, బట్టు భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు. అత్యవసర సమయంలో స్పందించి మహిళకు ప్రాణదాతగా నిలిచిన ఆర్ఎస్ఐ సాయి ప్రసన్నను స్థానికులు, వైద్య సిబ్బంది, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు అభినందించారు.

# గంగారాం తండా గ్రామపంచాయతీ పరిధిలో వర్షాకాల వ్యాధుల నివారణపై అవగాహన



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి ) జూలై 31:** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం ఆశా వర్కర్ జ్యోతి ఆధ్వర్యంలో గ్రామంలో పరిశుభ్రత, వర్షాకాల వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ జ్యోతి మాట్లాడుతూ, వర్షాకాలంలో విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇంటి చుట్టూ మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని, దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే దోమలు ఇళ్లలోకి రాకుండా కిటికీలు, తలుపులకు వలలు ఏర్పాటు చేసుకోవడం, దోమతెరలు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తే వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పరిశుభ్రతకు సంబంధించిన సూచనలను పాటిస్తామని చెప్పడమైనది

# ఇందల్వాయి సమీపంలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పొదల్లోకి.. తృటిలో తప్పిన ప్రమాదం







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఇందల్వాయి, జూలై 31:** నిజాంబాద్ నుంచి కుదుదుల్ పేట్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఇందల్వాయి మండల కేంద్రంలోని హంసన్‌పల్లి సమీపంలో శనివారం అదుపుతప్పి రహదారి పక్కనున్న పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగలేదు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులకు సహాయం అందించారు. అనంతరం ప్రయాణికులను మరో ఆర్టీసీ బస్సులో వారి గమ్యస్థానాలకు పంపించారు. ఈ ఘటనతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బస్సు పొదల్లోకి వెళ్లిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సంబంధిత అధికారులు ఘటనపై విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.

# జల సిరి గ్రామసభ విజయవంతం

ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు

రైతులకు ఫార్మ్ పాండ్లు -- గ్రామాభివృద్ధే లక్ష్యంగా విస్తృత చర్చ


**కామారెడ్డి ప్రతినిధి జులై 31 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా క్యాసం పల్లి తండా గ్రామంలో శుక్రవారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధి, జల వనరుల సంరక్షణ, పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. గ్రామంలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామసభలో నిర్ణయించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రైతులు తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి సాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అదేవిధంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో మురుగునీటి పారుదల, తాగునీటి నిర్వహణ, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, జల సిరి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కుటుంబం వర్షపు నీటి సంరక్షణలో




భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ నాగరాణి మాట్లాడుతూ గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభలో సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ నాగరాణి పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు సుకన్య వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత - ట్రాఫిక్ నియమాలను పాటించాలని విద్యార్థులకు సూచన







**ఆదర్శ పాఠశాల విద్యార్థులకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు**

**44వ జాతీయ రహదారి పై అవగాహన కల్పించిన పోలీస్ సిబ్బంది**

**ఎస్సై పుష్పరాజ్**

**సదాశివనగర్. జులై 31 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో ఉన్న కాశ్మీర్ టు కన్యాకుమారి ఎన్ హెచ్ 44 రోడ్డు సమీపంలో ఉన్న సదాశివనగర్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించామని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు. ఎస్సై పుష్పరాజ్. మాట్లాడుతూ ప్రతిరోజూ పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి ఇళ్లకు వెళ్లే సమయంలో జాతీయ రహదారిని దాటాల్సి వస్తుండడంతో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సదాశివనగర్ పోలీస్ సిబ్బంది నేషనల్ హైవే పెట్రోలింగ్ ఎస్సై మన్సూర్. కానిస్టేబుళ్లు ప్రమోద్ రెడ్డి. స్వామిరెడ్డి. మరియు ఇతర హైవే పెట్రోలింగ్ సిబ్బంది ప్రతిరోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ విద్యార్థులను సురక్షితంగా రోడ్డు దాటిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, రహదారిని జాగ్రత్తగా దాటే అలవాటు నేర్పించాలని కోరారు. వాహనదారులు పాఠశాలలు, కళాశాలల సమీపంలో వేగాన్ని తగ్గించి, విద్యార్థుల భద్రతకు సహకరించాలని. వాహనదారులకు సదాశివనగర్ పోలీస్ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుడ్ న్యూస్.. నవోదయ దరఖాస్తుల గడువు పెంపు




**నిజాంసాగర్ జూలై 31 ప్రజాజ్యోతి** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువును ఆగస్టు 7 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రాంబాబు తెలిపారు. ముందుగా జూలై 31తో ముగియాల్సిన గడువును విద్యార్థుల సౌకర్యార్థం మరో వారం రోజుల పాటు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జవహర్ నవోదయ విద్యాలయంలో నాణ్యమైన ఉచిత విద్య, వసతి, భోజనం తదితర సౌకర్యాలు కల్పించబడతాయని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను నవోదయ విద్యాలయం అధికారిక వెబ్‌సైట్ లేదా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసుకోవచ్చని ప్రిన్సిపాల్ రాంబాబు వెల్లడించారు.

## మల్లాపూర్ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**ఏడుగురు అరెస్ట్.. రూ.12,410 నగదు, మూడు బైకులు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం**



**బీర్కూర్, ప్రజాజ్యోతి జూలై 31:** బీర్కూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై బీర్కూర్ పోలీసులు శుక్రవారం మెరుపు దాడి నిర్వహించి ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు బీర్కూర్ ఎస్సై రాములు తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.12,410 నగదు, మూడు మోటార్‌సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రాములు వెల్లడించారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, కానిస్టేబుళ్లు తిరుపతి, సంతు, భాను, శివ, హోంగార్డు మొగలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ, ప్రజలు జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# ఇస్రోజీవాడిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి





**గ్రామాన్ని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ జితేంద్ర రెడ్డి**

**దోమల నివారణ చర్యలు, ఫ్రైడే డ్రై డే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 31 (ప్రజాజ్యోతి)** ప్రజారోగ్య పరిరక్షణ, గ్రామ పారిశుధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జితేంద్ర రెడ్డి శుక్రవారం విస్తృతంగా సందర్శించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పరిస్థితులు, దోమల నివారణ చర్యలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.

ముందుగా గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు, చెత్త సేకరణ విధానం, పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన ఆయన వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా పరిశుభ్రతను కాపాడాలని అధికారులకు సూచించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేసి మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు,



కూలర్లు, నీటి డబ్బాలు, పూల కుండీలు వంటి వాటిలో నిల్వ నీటిని తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్య నిర్వహణ విజయవంతమవుతుందని పేర్కొన్నారు.

అనంతరం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకొని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ చిన్నారులకు అందుతున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, హాజరు వివరాలు, రికార్డులు, పరిశుభ్రత, మౌలిక వసతులను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలపై కూడా ఆరా తీశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన జితేంద్ర రెడ్డి పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామమని, ప్రజలందరూ పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా, వేగవంతంగా అమలు కావాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ స్వామి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు కృపారాణి, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు కొత్త కల్పన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు రంజిత, మౌనిక, జ్యోతి, పాఠశాల సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో నిర్వహించిన తనిఖీలు, ప్రజలకు అందించిన సూచనలు స్థానికుల్లో అవగాహన పెంచడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు మరింత ఊతమిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఉగ్రవాయి గ్రామంలో ఎంపీఓ త్రివేద్ ఆకస్మిక తనిఖీ

**పారిశుధ్య నిర్వహణపై ఆరా... వర్షాకాల వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశం**

**ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి**

**-- అంగన్వాడీ కేంద్రాలు, పంచాయతీ రికార్డుల పరిశీలన**

**కామారెడ్డి ప్రతినిధి జూలై 31 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం, ఉగ్రవాయి గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా కామారెడ్డి మండల అధికారి (ఎంపీఓ) త్రివేద్ ఉగ్రవాయి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన ఎంపీఓ, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్రాల నిర్వహణ తీరు, పరిసరాల పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని





సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీఓ త్రివేద్ తెలిపారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి తొలగించడం, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచడం, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ప్రతి శుక్రవారం గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, పారిశుధ్య పరిరక్షణలో అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగితే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని ఎంపీఓ పేర్కొన్నారు.

## పలు వార్డ్ లో రాత్రిపూట వెలగని వీధి దీపాలు



**డోంగ్లి జూలై 31 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో అంధకారంలో మగ్గుతోంది. గ్రామ అభివృద్ధికి దూరమవుతుందనే మాటలు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. పలు కాలనీలో కష్టాలు మరింత పెరిగాయి. కాలనీలో నెల రోజులు నుంచి వెలగని వీధి లైట్లు రాకపోయినా పట్టించుకునే నాథుడే లేరని వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. కాలనీలో వీధి దీపాలు వెలగక దాదాపు నెల రోజులు గడుస్తున్నా గ్రామ సిబ్బంది అటు వైపు కన్నెత్తి చూసిన కూడా స్పందించకపోవడం వల్ల. వార్డులో వీధి దీపాల సమస్య ఉందని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, గ్రామ పంచాయతీ లో వీధిలైట్లు లేవని చెబుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. రాత్రి సమయంలో బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. రోడ్ల పక్కన చెత్తాచెదారం, డ్రైనేజీలు అపరిశుభ్రంగా ఉండటంతో రోడ్లపైకి రాత్రి సమయంలో పాములు వస్తున్నాయని కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు దృష్టి సారించి వీధి దీపాల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నలభై ఏళ్లకు పైగా విద్యాసేవలు

... ఘనంగా సి. దయానంద్ పదవీ విరమణ సన్మాన సభ

విద్యార్థుల సంక్షేమానికి రూ.12 వేల విరాళం

ఎండీఎం బియ్యం నిల్వ డబ్బాల కొనుగోలుకు చేయూత

జెడ్పీహెచ్ఎస్ గర్గుల్‌లో భావోద్వేగ వాతావరణంలో వీడ్కోలు కార్యక్రమం



**కామారెడ్డి ప్రతినిధి జూలై 31 ప్రజా జ్యోతి** జెడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్)గా విశిష్ట సేవలు అందించిన సి. దయానంద్ గారు జూలై 31, 2026న పదవీ విరమణ పొందిన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దయానంద్ గారికి ఘనంగా వీడ్కోలు పలికారు. దయానంద్ గారు తన ఉపాధ్యాయ జీవితమంతా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలతో కూడిన విద్యను బోధిస్తూ వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థుల పట్ల ఆయన చూపిన ఆప్యాయత, సహృదయత, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచిందని పలువురు కొనియాడారు.

పదవీ విరమణ సందర్భంగా కూడా విద్యార్థుల సంక్షేమాన్ని మరువకుండా మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) కోసం బియ్యాన్ని భద్రంగా నిల్వ చేసుకునేందుకు అవసరమైన నిల్వ డబ్బాల కొనుగోలుకు రూ.12,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ నిధులతో కొనుగోలు చేయనున్న రైస్ నిల్వ డబ్బాలను విద్యార్థుల వినియోగార్థం పాఠశాలకు బహూకరించారు. ఆయన చేసిన ఈ సేవకు సభలో పాల్గొన్న వారందరూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ఎల్లయ్య గారు మాట్లాడుతూ, దయానంద్ గారు విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన ఆదర్శ ఉపాధ్యాయుడని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా పాఠశాల అభివృద్ధికి చేయూతనందించడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని అన్నారు.

అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు కలిసి దయానంద్ గారిని శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. విద్యార్థులు కూడా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించారు.

ఈ సందర్భంగా దయానంద్ గారు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి తన జీవితంలో అత్యంత గొప్ప వరమని, విద్యార్థుల ప్రేమాభిమానాలే తనకు నిజమైన సంపద అని అన్నారు. పదవీ విరమణతో సేవలు ముగిసినా, విద్యా రంగానికి తనవంతు సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని తెలిపారు.

కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరూ దయానంద్ గారికి ఆరోగ్యకరమైన, ఆనందమయమైన, దీర్ఘాయుష్షుతో కూడిన విశ్రాంత జీవితం కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పేరు ఎల్లప్పుడూ గౌరవంగా నిలిచిపోతుందని సభలో పలువురు పేర్కొన్నారు.

# అసెంబ్లీ టైగర్ -- జనం గుండెల్లో ముద్ర జననేత ఉత్సవాలు


--నిజమైన నాయకత్వం ఆయనకే సొంతం

--ప్రజల మనిషి ప్రజాసేవకు అంకితం

--1ఆగస్టు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు పుట్టినరోజు

--కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి పిలుపు





**సదాశివనగర్, జులై 31 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి అసెంబ్లీ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించ బడుతుంది కావున కాంగ్రెస్ పార్టీ ప్రజలందరూ హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి. మాట్లాడుతూ వెనుకబడ్డ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న జనహృదయనేత ఎల్లారెడ్డి అసెంబ్లీ వెనుకబడ్డ అసెంబ్లీ నీ అన్ని అసెంబ్లీల అలాగే నా అసెంబ్లీ అన్ని రంగాల్లో ముందు ఉండాలంటూ అసెంబ్లీలో బల్ల గుద్ది మాట్లాడిన ఏకైక ఎమ్మెల్యే మన మదన్మోహన్ రావు అసెంబ్లీ టైగర్ జన్మదిన వేడుకలను సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామ శివారులో ఉన్న అశోక్ గార్డెన్ లో మన జనహృదయనేత ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. జన్మదిన వేడుకలు ఆగస్టు 01 శనివారం రోజున 10 గంటలకు నిర్వహించడం జరుగుతుంది సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో కొనసాగిన మాజీలు కొనసాగుతున్న వారు సీనియర్ నాయకులు సర్పంచ్ ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మదన్ అన్న జన్మదిన వేడుకల్లో పాల్గొనాలని సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. అందరికీ ఆహ్వానం పలికారు.

# కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డిలో గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు



**కామారెడ్డి ప్రతినిధి జులై 31 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం, చిన్న మల్లారెడ్డి: మహిళల సంక్షేమం, ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ సంఘం అధ్యక్షురాలు, సీఏలు, గ్రామ సంఘ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా మహిళల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామ ప్రజలు, సంఘ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజేందర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రజల సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.

# గిరిజనులు, దళితులు, బీసీ రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్, ఎమ్మెల్యేలు తక్షణం స్పందించాలి

పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

లేదంటే ఫారెస్ట్ అధికారులతో బహిరంగ చర్చకు సిద్ధం:

సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్




**కామారెడ్డి, ప్రతినిధి జూలై 31 ప్రజా జ్యోతి** జిల్లాలో దళితులు, బీసీలు, గిరిజనులు, పేద రైతుల భూముల సమస్యలను పరిష్కరించకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న ఫారెస్ట్ అధికారులపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పేదల సమస్యలపై ఫారెస్ట్ అధికారులతో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

శుక్రవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రశ్నించే వారిపై ఫారెస్ట్ అధికారులు ఎదురుదాడికి దిగడం సరికాదన్నారు. ప్రజల తరఫున మాట్లాడుతున్న నాయకులపై విధులకు ఆటంకం కలిగించారంటూ ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు.

గిరిజన రైతుల ఆత్మహత్యలకు కారణం ఎవరు?

గిరిజన రైతులు తమ భూముల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, భూమి హక్కులు లభించక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కొంతమంది గిరిజన రైతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడటానికి ఫారెస్ట్ అధికారుల వేధింపులే కారణమని ఆరోపించారు. ఈ విషయాలను ప్రశ్నించిన సీపీఎం నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదన్నారు.

పేద రైతులను శత్రువులుగా చూడొద్దు

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద రైతులను ఫారెస్ట్ అధికారులు శత్రువులుగా చూడడం మానుకోవాలని చంద్రశేఖర్ హితవు పలికారు. పోడు భూముల సమస్య జిల్లాలో ప్రధాన సమస్యగా మారిందని, ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న మండలాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు.

ప్రజలకు, రైతులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం సమస్యను మరింత జటిలం చేయకుండా వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఫారెస్ట్ శాఖకు కేటాయించిన భవనాల స్థలాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపణ

రాజంపేట, మాచారెడ్డి, గాంధారి, లింగంపేట్ మండలాల్లోని తండాలు, గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్ల నిర్మాణాలను ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని చంద్రశేఖర్ ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన రోడ్లు, మౌలిక సదుపాయాల పనులకు ఆటంకాలు కల్పించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కూడా అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజల అభివృద్ధిని అడ్డుకునే అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అక్రమార్కులకు అండగా... గిరిజనులపై కేసులా?

అడవి సంపద, కలప అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కొంతమంది అక్రమార్కులతో చేతులు కలిపి వ్యవహరిస్తున్నారని చంద్రశేఖర్ ఆరోపించారు. తమ జీవనాధారం కోసం అడవిలో లభించే మర్రి పండ్లు, ఇతర అటవీ ఉత్పత్తుల కోసం వెళ్లే గిరిజనులపై అక్రమ కేసులు నమోదు చేయడం దారుణమన్నారు.

గిరిజనులు, పేద రైతుల జీవన హక్కులను గౌరవించాలని, వారిని భయభ్రాంతులకు గురిచేసే చర్యలను వెంటనే నిలిపివేయాలని కోరారు.

బహిరంగ చర్చకు సవాల్

ఫారెస్ట్ అధికారులు తమ చర్యలు సరైనవేనని భావిస్తే ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ సవాల్ చేశారు. ప్రజల సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని, పేదలు, గిరిజనులు, రైతుల హక్కుల కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు.

ఈ ప్రకటనలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొత్త నర్సింలు, ముదాం అరుణ్ పాల్గొన్నారు.

# వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం:

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి పట్టణంలో పర్యటించి పరిస్థితుల పరిశీలన

సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 31 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ప్రజల ప్రాణ భద్రతే తమ తొలి ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పష్టం చేశారు. వర్షాల ప్రభావాన్ని తెలుసుకునేందుకు శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు.

పట్టణంలో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అసౌకర్యం కలగకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రధాన రహదారిపై గత కొన్ని రోజులుగా నిలిచిన వర్షపు నీటిని తక్షణమే తొలగించాలని సూచించారు. కేవలం తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా భవిష్యత్తులో వర్షపు నీటి నిల్వ సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. రోగులు, వారి సహాయకులకు ఇబ్బందులు కలగకుండా రహదారుల మరమ్మతులకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

పెద్ద చెరువు వద్ద అప్రమత్తత

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో అలుగు ప్రవహిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. సంప్రదాయ పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం చెరువు పరిసర పరిస్థితులను పరిశీలించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాలర్లు చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో చెరువులు, కాలువలు, వాగుల వద్దకు వెళ్లడం ప్రమాదకరమని ప్రజలకు సూచించారు.

చెరువు ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లకుండా అవసరమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని, పోలీసు మరియు మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

కాలనీల్లో పర్యటించి ప్రజలకు సూచనలు

కామారెడ్డి పట్టణంలోని జీఆర్ కాలనీలో పర్యటించిన కలెక్టర్ అక్కడి





పరిస్థితులను పరిశీలించారు. కాలనీ ప్రజలతో మాట్లాడి వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు అందించే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, "ప్రజల ప్రాణ భద్రతే జిల్లా యంత్రాంగం తొలి ప్రాధాన్యం. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి. నీటి నిల్వలు, చెరువులు, కాలువలు, ఇతర ప్రమాదకర ప్రాంతాలపై నిరంతర నిఘా ఉంచాలి. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటించాలి. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి" అని అన్నారు. పర్యటనలో పాల్గొన్న అధికారులు ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, తహసీల్దార్ హిమబిందు, స్థానిక కౌన్సిలర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఎన్. హన్మంతరావు నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎ. వినీత్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సి.హెచ్. వేణుప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్వో--ఏఓల కీలక సమీక్ష

**ఆర్ఓఎఫ్ఆర్ భూములు, పంటల మార్పిడిపై ప్రత్యేక దృష్టి**



**గాంధారి, జూలై 31 (ప్రజాజ్యోతి )** ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో పంటల మార్పిడిని వేగవంతం చేయడంతో పాటు గాంధారి మండలంలోని పంటల సాగు విస్తీర్ణంపై సమగ్ర సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ అధికారులకు ఎఫ్ఆర్వో రమేష్, మండల వ్యవసాయ అధికారి రాజాలింగం సూచించారు. గాంధారి మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఏఈఓలకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో పంటల మార్పిడి (క్రాప్ డైవర్సిఫికేషన్) అమలుపై విస్తృతంగా చర్చించారు. క్లస్టర్ల వారీగా వివిధ పంటల సాగు విస్తీర్ణం, పంటల మార్పిడి వివరాలను సమీక్షించి, క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఏఈఓలను ఆదేశించారు.అనంతరం రైతువేదికలో ఎరువుల విక్రయ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యాప్ వినియోగం ద్వారా ఎరువుల విక్రయాల నమోదు, పర్యవేక్షణ మరింత పారదర్శకంగా నిర్వహించే విధానంపై అధికారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో రమేష్, మండల వ్యవసాయ అధికారి రాజాలింగం, ఏఈఓలు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ తండాలోకి వరదనీరు.. సర్పంచ్ చొరవతో తక్షణ సహాయక చర్యలు



**గాంధారి, జూలై 31 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని దుబ్బ తండాలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోత వర్షానికి తండాలోని పాల్తియా సీతారాం (పుల్వంత) నివాసంలోకి భారీగా వరదనీరు చేరడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమాచారం అందుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ రాథోడ్ దేవి సింగ్ ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. చిన్న మోటార్‌ను ఏర్పాటు చేసి ఇంట్లో నిలిచిపోయిన నీటిని బయటకు పంపించి బాధిత కుటుంబానికి ఊరటనిచ్చారు.ఈ సహాయక చర్యల్లో రాథోడ్ ఛత్రు, జీపీ కారోబార్ గపర్, వార్డు సభ్యుడు మాలోత్ బాలు, వాటర్‌మెన్ ముంతాజ్‌తో పాటు గ్రామస్తులు సైతం పాల్గొని సహకరించారు. సకాలంలో స్పందించి ఇబ్బందులను తొలగించిన సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సేవలను బాధితుడు పాల్తియా సీతారాం, తండావాసులు అభినందించారు.

## తిమ్మక్‌పల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు ఘనంగా చీరల పంపిణీ

మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

-- సర్పంచ్ గుర్రాల లక్ష్మి



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 31 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో ఐకేపీ (ఇందిరా క్రాంతి పథం) ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

గ్రామంలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా సంఘ సభ్యులకు చీరలను అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి స్వయం సహాయక సంఘాలు బలమైన వేదికలుగా నిలుస్తున్నాయని అన్నారు. మహిళలు సంఘాల ద్వారా పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని కుటుంబంతో పాటు గ్రామాభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హురాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు గ్రామీణ మహిళల్లో ఆర్థిక స్వావలంబనను పెంపొందించడమే కాకుండా సామాజిక చైతన్యాన్ని కూడా పెంచుతున్నాయని పేర్కొన్నారు. మహిళలు సంఘాల ఐక్యతను కాపాడుకుంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, పొదుపు, రుణాల సక్రమ వినియోగం ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితిని మరింత మెరుగుపర్చాలని సూచించారు.

అనంతరం మహిళా సంఘ సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. చీరలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, ఐకేపీ అధికారులకు, గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా చీరలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు సుజాత, వివో సభ్యులు లావణ్య, రజిత, సి.ఓ. బాలలక్ష్మి, గ్రామ మహిళా సంఘ సభ్యులు, వివో సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మహిళా సంఘ సభ్యులు, నిర్వాహకులు విశేషంగా కృషి చేశారు. మహిళల ఐక్యత, సాధికారతకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామంలో ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని మహిళలు కోరారు.

# గుడిసెలోనే జీవనం





రెండో విడతలోనైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి అన్నేపల్లి రాజు వినతి

జిల్లా అధికారులను మానవతా దృక్పథంతో స్పందించాలని విజ్ఞప్తి

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 31 (ప్రజా జ్యోతి)** సొంతంగా ఇంటి స్థలం ఉన్నప్పటికీ ఇందిరమ్మ గృహ పథకం కింద ఇల్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురైన కామారెడ్డి పట్టణంలోని ఎస్సీవాడకు చెందిన అన్నేపల్లి రాజు, రెండో విడతలోనైనా తనకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని కలిసి వినతిపత్రం అందజేశారు. పేదలకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం నిజమైన అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అన్నేపల్లి రాజు మాట్లాడుతూ, తనకు ఇంటి నిర్మాణానికి అవసరమైన సొంత స్థలం ఉన్నందున ఇందిరమ్మ గృహ పథకానికి దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. మొదటి విడతలో తన పేరు ఉంటుందని సంబంధిత అధికారులు చెప్పినప్పటికీ చివరకు తనకు ఇల్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తన కుటుంబం తీవ్ర నిరాశకు గురైందని, ప్రభుత్వం మరో అవకాశం కల్పించి రెండో విడతలోనైనా తనకు ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని వేడుకున్నారు. ప్రస్తుతం తాను కామారెడ్డి బైపాస్ సమీపంలోని చిన్న గుడిసెలో నివసిస్తున్నానని, అదే గుడిసెలో వంట చేసుకుని, అదే చోట నిద్రిస్తూ అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నానని తెలిపారు. వర్షాకాలంలో గుడిసెలో ఉండటం మరింత కష్టంగా మారుతోందని, ఎండలు, వానలు, చలిలో కుటుంబంతో కలిసి అనేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. శాశ్వత నివాసం లేక ప్రతి రోజూ అభద్రతతో జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

పేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం తనలాంటి అర్హులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఇల్లు మంజూరు కాకపోవడం బాధాకరమని, అధికారులు తన దరఖాస్తును మరోసారి పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని కలిసి తన పరిస్థితిని వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అన్నేపల్లి రాజు జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులను వేడుకుంటూ, తన కుటుంబ పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించాలని, రెండో విడతలోనైనా ఇందిరమ్మ గృహ పథకం కింద ఇల్లు మంజూరు చేసి తమకు శాశ్వత నివాసం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు

## జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

**విజేతలను అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి**



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 31 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీల్లో విశిష్ట ప్రతిభ కనబర్చి పలు బహుమతులు సాధించారు. మై భారత్ పోర్టల్ ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన కామారెడ్డి జిల్లా స్థాయి పోటీల్లో కళాశాల విద్యార్థినులు పలు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. డ్యాన్స్ విభాగంలో శ్రావ్య అండ్ గ్రూప్ ప్రథమ బహుమతి, నినాద రచనలో కె. మానస ద్వితీయ బహుమతి, భార్గవి తృతీయ బహుమతి, కవితా రచనలో ప్రశర్ష ద్వితీయ బహుమతి, వక్తృత్వ పోటీలో రాజ భవాని ద్వితీయ బహుమతి, గాన పోటీలో కె. సుప్రియ తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి విజేతలను అభినందించారు. విద్యార్థినులు ఇలాంటి పోటీల్లో మరింత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటడంతో పాటు కళాశాలకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ, సభ్యులు మౌనిక, యువరాణి, కృష్ణవేణి, అలాగే కళాశాల అధ్యాపకులు విజేతలను అభినందిస్తూ వారి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహణ -- డాక్టర్ సురేష్



**రామారెడ్డి జూలై 31 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని కన్నాపూర్ తండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కత్రోత్ మంగి గోవింద్ ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరంలో మొత్తం 41 మంది రోగులను పరీక్షించి, అవసరమైన వైద్య చికిత్సతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ ప్రజలకు ప్రస్తుతం ప్రబలుతున్న కాలానుగుణ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, విరేచనాల వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు మరియు ముందస్తు జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా దోమల నివారణ చర్యలు గురించి ప్రజలకు వివరించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, కుండీలు, డబ్బాలు వంటి వస్తువుల్లో నిల్వ నీటిని తరచుగా తొలగించాలని సూచించారు. వారానికి ఒకసారి “డ్రై డే” కార్యక్రమాన్ని పాటిస్తూ ఇంటి పరిసరాల్లో నిల్వ నీటిని పూర్తిగా తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి చల్లార్చిన తర్వాత మాత్రమే వినియోగించాలని, జ్వరం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శ్రీహరి, ఆశా కార్యకర్త రుక్మిణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ సర్టిఫికెట్ అందజేత

-- విశ్వహిందూ పరిషత్ ప్రఖండ శాఖ



**రామారెడ్డి జూలై 31 (ప్రజా జ్యోతి)** విశ్వహిందూ పరిషత్ రామారెడ్డి ప్రఖండ ఆధ్వర్యంలో సేవా విభాగంలో భాగంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ రామారెడ్డి కేంద్రంగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ సంఘటన క్షేత్ర మంత్రి గుమ్మల్ల సత్యం జి మాట్లాడుతూ హిందూ మహిళలు తమ సొంత కాళ్ళ మీద నిలబడే లాగా ఈ విశ్వహిందూ పరిషత్ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో జరుపుతున్నాయని తెలియజేశారు. దాంట్లో భాగంగా శుక్రవారం రామారెడ్డి గ్రామంలో సర్టిఫికెట్ వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సేవా ప్రముఖ రాజేందర్ రెడ్డి,ప్రాంత మాతృ శక్తి సహ సంయోజిక శ్రీ వాణి, విశ్వహిందూ పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధారపు నిత్యానందం, కార్యదర్శి దండబోయిన గంగాధర్, కోశాధ్యక్షులు అమ్మల శ్రీనివాస్, బజరంగ్దళ్ కామారెడ్డి జిల్లా సహ సంయోజక్ కడెం సాయి కుమార్, విశ్వహిందూ పరిషత్ రామారెడ్డి ప్రబండ ఉపాధ్యక్షులు బుంపల్లి భాస్కర్, ప్రకండ ధర్మ ప్రసార్ ప్రముఖ్ పిప్పరి నరేష్, మాతృశక్తి ప్రఖండ సంయోజిక దండబోయిన శిల్ప, సహ సంయోజిక దండబోయిన దీపిక,అలాగే మాతృశక్తి ,దుర్గా వాహిని కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒక వైపు రాయలసీమ... మరో వైపు ఉత్తరాంధ్ర... అంతు చిక్కని జగన్ వ్యూహం

**విజయవాడ :** ప్రాంతీయ సెంటిమెంట్లను రగిల్చి రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం ప్రజాస్వామ్యంలో కొత్తేమీ కాదు. అయితే, ఒకే రాజకీయాధికారం కోసం ఒకే పార్టీ ఒకే సమయంలో వేర్వేరు ప్రాంతాల్లో భిన్నమైన, వివాదాస్పదమైన డిమాండ్లను తెరపైకి తెచ్చే వ్యూహాలు అరుదుగా కనిపిస్తాయి. వైఎస్సార్‌సీపీ ప్రస్తుతం అమలు చేస్తున్నట్లుగా భావిస్తున్న వ్యూహం సరిగ్గా ఈ తరహాకే చెందినది. ఒకవైపు రాయలసీమ అన్యాయం పేరుతో ప్రత్యేక రాష్ట్ర హోదా అనే నినాదాలను సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతల ద్వారా ప్రోత్సహిస్తూ, మరోవైపు ఉత్తరాంధ్రలో ధర్మాన ప్రసాదరావు వంటి సీనియర్ నేతలతో ప్రత్యేక ఉత్తరాంధ్ర సెంటిమెంట్‌ను రగిలించే ప్రయత్నాలు చేస్తున్నారు.ప్రజల వాస్తవ అవసరాలు, వారి ఆలోచనా ధోరణితో సంబంధం లేకుండా కేవలం సొంత మీడియా, సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల ద్వారా తమ అభిప్రాయాలను ప్రజలపై రుద్దవచ్చన్న ధీమా ఈ తరహా వ్యూహాలకు మూలధనం. సమాజంలో ప్రాంతీయ అసమానతలు ఉన్నప్పుడు వాటిని పరిష్కరించే సమగ్ర ప్రణాళికలు రూపొందించడం బాధ్యతాయుతమైన రాజకీయం అవుతుంది. కానీ, ప్రాంతాల మధ్య వైషమ్యాలను రగిల్చడం పొలిటికల్ ప్రాక్సీ డ్రామాను తలపిస్తోంది. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేస్తే తమకు రాజకీయంగా మేలు అనుకుంటున్నారు.ఈ తరహా ప్రాంతీయ విద్వేష వ్యూహం రాజకీయంగా తగలబెట్టేలా మారే ముప్పు ఎక్కువ. 2019-2024 మధ్య కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల ప్రయోగం దీనికి ప్రత్యక్ష నిదర్శనం. పరిపాలనా వికేంద్రీకరణ అనే ఆకర్షణీయమైన పదబంధం వెనుక అమరావతి, విశాఖపట్నం, కర్నూలు ప్రాంతాల మధ్య ప్రాంతీయ విభజనలను రగిల్చారనే భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. ఫలితంగా, ఏ ఒక్క ప్రాంతంలోనూ వైఎస్సార్‌సీపీకి స్పష్టమైన విశ్వసనీయత దక్కకపోగా, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది.ఒకసారి దెబ్బతిన్న వ్యూహాన్నే మళ్లీ కొత్త సీసాలో పాత మద్యంలా మార్చి ప్రయోగించడం పార్టీ భవిష్యత్తుకే ప్రమాదకరం. తమపై తామే పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకోవడం లాంటి ఈ తీరు వల్ల గతంలో వచ్చిన చేదు అనుభవాల నుంచి నాయకత్వం పాఠాలు నేర్చుకోలేదనే సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. మూడు రాజధానుల అంశంపై ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఇప్పటికే రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లగా, ఇప్పుడు మళ్లీ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ఉద్యమాల పేరుతో ప్రాంతీయ కార్డ్‌ను ఉపయోగిస్తే మిగిలిన కొద్దిపాటి రాజకీయ స్థానం కూడా కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఇప్పుడు ఓటర్లు వైరల్ కంటెంట్‌కే పరిమితం కావడం లేదు.. గందరగోళం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకునే వ్యూహాలు సుదీర్ఘకాలంలో వికటిస్తాయి. సెంటిమెంట్ రాజకీయాల కంటే అభివృద్ధి, ఆర్థిక పురోగతి, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలకే ప్రజలు ప్రాధాన్యమిస్తున్న తరుణంలో, ప్రాంతాల మధ్య విద్వేషాలను ప్రోత్సహించే విధానం

# ఇంకా తేలని రాష్ట్రాల పంచాయితీ
# పుష్కర కాలమైన బదిలీ కాని ఆస్తులు

**హైదరాబాద్ :** రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లైనా ఇంకా రెండు రాష్ట్రాల మధ్య ప్రభుత్వ భవనాల పంపకాలు పూర్తి కాలేదు. హైదరాబాద్‌లో ఉన్న ప్రభుత్వ భవనాలను ఆంధ్రప్రదేశ్ సర్కా?ర్ ఇంకా తెలంగాణకు అప్పగించలేదు. కొన్ని భవనాలను ఖాళీ చేసినప్పటికీ వాటిని అప్పగించలేదు. మరికొన్ని భవనాల్లో ఏపీ ఉద్యోగులు కొనసాగుతున్నారు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్ సహా కీలక ఆస్తుల బదిలీ కూడా పెండింగ్‌లోనే ఉంది. ఆస్తుల విభజన, నదీ జలాల పంపకం వంటి అంశాలు ఇంకా పరిష్కారం కాకపోవడంతో రెండు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగి పుష్కర కాలం పూర్తి అయిపోయింది. హైదరాబాద్ నగరం ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు కొనసాగింది. ఆ గడువు కూడా తీరిపోయి 2 ఏళ్లు గడిచింది. అయితే ఈ 12 ఏళ్లు పూర్తి అయినా రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన అంశం ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ మధ్య పలు సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉంటున్నాయి. మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లోని ప్రభుత్వ భవనాల బదిలీ ముందుకు సాగడం లేదు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం హైదరాబాద్‌లోని మొత్తం 2,565 ప్రభుత్వ భవనాల్లో 589 భవనాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. మిగిలిన 1,976 భవనాలను తెలంగాణకు అప్పగించారు. అయితే ఉమ్మడి రాజధాని గడువు ముగిసిన తర్వాత ఈ భవనాలను తెలంగాణకు అప్పగించాలని అప్పుడే తేల్చి చెప్పారు. కానీ ఇప్పటి వరకు ఆ ప్రక్రియ మాత్రం ప్రారంభం కాలేదు.పాటిగడ్డ, బంజారాహిల్స్, కుందన్‌బాగ్, ఎర్రమంజిల్, సైఫాబాద్, మలక్‌పేట్, ఖలాదేరా, మదన్నపేట వంటి ప్రాంతాల్లో ఉన్న ఈ భవనాలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతున్నాయి. తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. మొత్తం 589 భవనాల్లో 221 భవనాల్లో ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా.. మరో 368 భవనాలను వారు ఖాళీ చేసినప్పటికీ



తెలంగాణ ప్రభుత్వానికి మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా అప్పగించలేదు.రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు 2024 జూలై 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం అయి చర్చించారు. అనంతరం అధికారులు, మంత్రుల కమిటీలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. అయితే ఈ మీటింగ్ జరిగి కూడా 2 ఏళ్లు గడిచినా ఆస్తుల పంపకాల విషయంలో ఎలాంటి పురోగతి కనిపించలేదు.లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వంటి కీలక ప్రభుత్వ భవనాల బదిలీ కూడా ఏపీ, తెలంగాణ మధ్య వివాదంగానే కొనసాగుతోంది. ఈ భవనాన్ని తిరిగి అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం కోరగా.. షెడ్యూల్-9, షెడ్యూల్-10 కింద ఆస్తుల విభజనతో పాటు ఇతర పెండింగ్ అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో ఆ విజ్ఞప్తిని తిరస్కరించింది.ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఆధీనంలో ఉన్న భవనాల్లో మలక్‌పేట్‌లోనే అత్యధికంగా 308 భవనాలు ఉన్నాయి. పాటిగడ్డలో 95, ఎర్రమంజిల్‌లో 67, కుందన్‌బాగ్‌లో 44, బంజారాహిల్స్‌లో 33, ఖలాదేరాలో 13, సైఫాబాద్‌లో 12, పంజాగుట్టలో 9, మదన్నపేటలో 8 భవనాలు ఇప్పటికీ ఏపీ వద్దే ఉన్నాయి. ఆస్తుల విభజనతో పాటు నదీ జలాల పంపకం, ప్రాజెక్టుల అనుమతులు వంటి పలు కీలక అంశాలు కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. దీంతో రాష్ట్ర విభజనకు సంబంధించిన ప్రధాన సమస్యలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# డిఫెన్స్‌లో మోడీ

**న్యూఢిల్లీ :** కేంద్రంలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల జెన్ జీ ఆందోళనను ఆసరా చేసుకుని రాహుల్ కేంద్రంపై విరుచుకు పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మ్యాగ్జిమం ప్రెషర్ వ్యూహాన్ని రెడీ చేసుకున్నారు. జెన్-జీ విద్యార్థుల నిరసనల తీవ్రతకు, ప్రతిపక్షాల వరుస ఆందోళనలకు లొంగి కేంద్రం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయించారు. ప్రధాని మోదీ హయాంలో కేంద్రం ఇంతటి తీవ్ర ఆత్మరక్షణ ధోరణిలోకి వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పరిణామాన్ని తమకు లభించిన అతిపెద్ద విజయంగా భావిస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ద్వయం.. ఇప్పుడు తమ దాడులను నేరుగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపైకి మళ్లించారుపార్లమెంట్ లోపల, బయట రాహుల్ గాంధీ తీవ్రమైన ఆరోపణలు గుప్పిస్తూ రాజకీయ వేడిని పెంచారు. విద్యార్థుల ఆందోళనలపై పోలీసుల చర్యలను ప్రస్తావి విద్యార్థుల శరీరంపైకి పెల్లెట్లు, బుల్లెట్లు వేయించింది అమిత్ షానే అంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సభలో మాట్లాడేందుకు పూర్తి అవకాశం ఇవ్వలేదని ఆరోపిస్తూ బయటకు వచ్చి విలేకరుల సమావేశం పెట్టి, జెన్-జీ తరాన్ని రెచ్చగొట్టేలా నేరుగా హోంమంత్రినే టార్గెట్ చేయడం ప్రతిపక్షం మార్చుకున్న దూకుడు వైఖరికి నిదర్శనం. సభలో ప్రియాంక గాంధీ సైతం ఇదే తరహా దూకుడును ప్రదర్శిస్తుండటంతో.. పార్లమెంట్‌లో ప్రతిపక్షం ఎటాక్ మోడ్‌లోకి వెళ్లగా, అధికార పక్షం కౌంటర్ ఇచ్చుకోవడానికి కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.మరో వైపు ప్రధాన్‌ను మార్చేసినట్లుగా ప్రధానిని మార్చేస్తామని కాక్రోచ్ పార్టీ ప్రెసిడెంట్ దీప్కే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రధాని మోదీ ఇన్ ఫ్లూయన్సర్‌గా మారాలని మాట్లాడుతున్నారు. వారి వెనుక ఆమ్ ఆద్మీ వంటి పార్టీలు ఉన్నాయి. ఆ విషయం బహిరంగంగా చెప్పుకోవడం లేదు. బీజేపీకి తెలుసు. కానీ ఇలాంటి వారికి బలం ఇచ్చింది బీజేపీ డిఫెన్సివ్ ధోరణినే. అందుకే భరించక తప్పడం



లేదు.దశాబ్దాలుగా ఎలక్షన్ మెషినరీని, పార్లమెంటరీ వ్యూహాలను శాసిస్తున్న బీజేపీ, మోదీ-షా ద్వయం ఈ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు స్వంత శైలిలో కౌంటర్ స్ట్రాటజీని అమలు చేస్తోంది. అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన పెల్లెట్ ప్రయోగం ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని, పార్లమెంట్ వేదికగా క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జితేంద్ర సింగ్‌లు సభలో తీవ్రంగా నిలదీశారు. రూల్ బుక్ ఆధారంగా స్పీకర్ చేత ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించేలా చేయడంలో సఫలమయ్యారు. డిఫెన్సివ్‌గా కనిపిస్తూనే, మరోవైపు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్ వంటి జాతీయ భద్రతా బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదింపజేసుకుంటూ.. తాము నేషనల్ సెక్యూరిటీ విషయంలో రాజీపడేదే లేదని, ఓటు బ్యాంక్ రాజకీయాలకు లొంగబోమని తమ శ్రేణులకు సంకేతాలు ఇస్తున్నారు. రాహుల్ గాంధీ విద్యార్థులను, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ దేశంలో అశాంతిని రేపుతున్నారని, ఆర్ఎస్ఎస్ , విద్యావ్యవస్థపై బురద జల్లుతున్నారని బీజేపీ మీడియా విభాగాలు విస్తృత ప్రచారం మొదలుపెట్టాయి. కానీ ఇవన్నీ అంతగా ప్రజల్లోకి వెళ్లడం లేదు.అత్యధిక సీట్లతో తిరుగులేని బలంతో ఉన్నప్పటికీ.. జెన్ జీ యువత ఆలోచనలు, వీధి పోరాటాలు , రాహుల్ గాంధీ దూకుడు ఈ సరికొత్త సవాలును తిప్పికొట్టడం బీజేపీకి అంత తేలికైన విషయమేమీ కాదు. ప్రభుత్వం బడ్జెట్, బిల్లుల ఆమోదంపై దృష్టి పెట్టినప్పటికీ.. మీడియా, సోషల్ మీడియా నెరేటివ్ యుద్ధంలో రాహుల్ పెంచుతున్న వేడిని బీజేపీ ఎంతవరకు అదుపు చేయగలుగుతుందనేది రాబోయే రోజుల్లో తేలనుంది

# రేవంత్ కు గ్రేటర్ కలవరం

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అంత సులువు కాదు. అధికారంలో ఉన్నారన్న మాటే కానీ గ్రేటర్ ఎన్నికలపై కొంత ఆందోళన కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. అనేక అంశాలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశముంది. మొన్నటి ఎన్నికల్లోనూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్‌కు ఒక్క శాసనసభ నియోజకవర్గంలోనూ గెలవలేదు. తర్వాత జరిగిన రెండు ఉప ఎన్నికల్లో మాత్రం గెలిచి హైదరాబాద్ లో కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం లభించినట్లయింది. అయితే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు మాత్రం అంత సులువు కాదన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగర అభివృద్ధి కంటే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలపై దృష్టి పెట్టిందన్న విమర్శలున్నాయి. బీఆర్ఎస్ హయాంలో వేగంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, కానీ కాంగ్రెస్ హయాంలో కొంత హైదరాబాద్ లో అభివృద్ధి వెనకబడి ఉందని అంటున్నారు. రియల్ ఎస్టేట్ కూడా పెద్దగా ముందుకు పోవడం లేదు. అనేక ఇళ్లు కొనుగోలు చేయకుండా మూలన పడి ఉన్నాయి. ఇదే సమయంలో రహదారులు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయి. వర్షం కురిస్తే చాలు మ్యాన్ హోల్స్ లో పడి మృతులు కూడా ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నారు. అలాగే మంచినీటి సరఫరా కూడా వేసవిలో సక్రమంగా అందకపోవడంతో నగర వాసులు ఒకింత అసంతృప్తితో ఉన్నారంటున్నారు మరొకవైపు హైడ్రా అంశం కూడా కీలకంగా మారింది. హైడ్రా అధికా రులు ఆక్రమణలు కూల్చివేయడంతో అనేక మంది తమ నివాసాలను కోల్పోయారు. హైడ్రా ఏకపక్షంగా వ్యవహరి స్తుందని, అన్యాయంగా కూల్చివేస్తుందని ఆరోపిస్తున్నారు. మరొకవైపు మూసీ రిజర్వాయర్ ప్రక్షాళన పనులు ప్రారంభిస్తామని చెప్పడం, సర్వేలు చేయడం వంటివి కూడా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలున్నాయన్న అంచనాలు వినపడుతున్నాయి. దీంతో పాటు హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్, బీజేపీ బలంగా ఉండటం, కాంగ్రెస్ ఏ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక స్థానాలను సాధిస్తుందన్న ప్రశ్నలు సొంత పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. బీజేపీ హిందుత్వ నినాదంతో వెళుతుండటం, మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ సన్నిహిత్వంపై ప్రశ్నిస్తుండటం కూడా కాంగ్రెస్ ను కొంత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు కలవరానికి గురి చేస్తున్నాయని చెప్పక తప్పదు.

## భారతికి కిలక బాధ్యతలు

**కడప :** వైసీపీలో అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఆయన నాయకత్వమే ప్రధాన బలంగా నిలిచింది. పార్టీ విజయాలు, పరాజయాలు, రాజకీయ నిర్ణయాలు అన్నీ కూడా జగన్ చుట్టూనే తిరిగాయి. అయితే మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్టీ నిర్వహణలో మరో కీలక నాయకత్వం అవసరమనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.గతంలో విజయసాయిరెడ్డి పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించారని భావించేవారు. ఆయన పార్టీకి దూరమైన తర్వాత ఆ బాధ్యతలను సజ్జల రామకృష్ణారెడ్డి సమన్వయం చేస్తున్నారని ప్రచారం ఉన్నప్పటికీ, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఇంకా మార్పులు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నేతలు కోటరీ రాజకీయాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే ప్రచారం కూడా సాగుతోంది.ఈ పరిస్థితుల్లో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జగన్ కొత్త వ్యూహం సిద్ధం చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రానున్న సంవత్సరాల్లో ఆయన ప్రజల మధ్య ఎక్కువ సమయం గడపాలని, రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేపట్టాలని భావిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అలాంటి సమయంలో పార్టీ రోజువారీ వ్యవహారాలను చూసుకునే నమ్మకమైన నాయకత్వం అవసరమని ఆయన భావిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. జగన్ సతీమణి వైఎస్ భారతి పేరు ఎక్కువగా వినిపిస్తోంది. కుటుంబ సభ్యురాలు కావడం, సంస్థాగత వ్యవహారాలపై అవగాహన ఉండడం, నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉండడం వంటి కారణాలతో ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇతర నేతలకు అలాంటి బాధ్యతలు ఇస్తే అంతర్గత విభేదాలు వచ్చే అవకాశం ఉంటుందని కొందరు అభిప్రాయపడుతుండగా, భారతి అయితే అందరినీ సమన్వయం చేయగలరని కూడా అంటున్నారు.ఇప్పటి వరకు భారతి ప్రత్యక్ష రాజకీయాల్లో పెద్దగా చురుకుగా కనిపించలేదు. అయితే ఎన్నికల సమయంలో పులివెందుల ప్రాంతంలో జగన్ తరఫున ప్రచారం నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. అలాగే వ్యాపార, సంస్థాగత అంశాల నిర్వహణలో ఆమెకు అనుభవం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అనుభవం పార్టీ నిర్వహణలో కూడా ఉపయోగపడుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు.రానున్న సాధారణ ఎన్నికల్లో కడప లోక్‌సభ స్థానం నుంచి భారతిని పోటీ చేయించే అవకాశాన్ని జగన్ పరిశీలిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డి ఇప్పటికే వరుస విజయాలు నమోదు చేశారు. అయితే భవిష్యత్తులో భారతిని బరిలోకి దింపితే ఆ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాలపై కూడా పార్టీకి మరింత బలం చేకూరుతుందనే అంచనాలు కొందరు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇవన్నీ ఇప్పటికైతే అధికారికంగా ధృవీకరించబడిన విషయాలు కావు. పార్టీ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అందువల్ల భారతి పార్టీ కీలక బాధ్యతలు చేపడతారా, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారా అన్నది రాబోయే రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం మాత్రం ఈ ప్రచారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

## పేపర్ మిల్లు ఎన్నకల్లో జనసేన ఫ్రంట్ విజయం

**రాజమండ్రి :** రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్లు కార్మిక సంఘాల ఎన్నికల్లో జనసేన ఫ్రంట్ ఘన విజయం సాధించింది. వైసీపీ, టీడీపీ కూడా పోటీ చేసిన ఈ త్రిముఖ పోరులో జనసేన, ఏఐటీయూసీ, ఎఫ్ఐటీయూ యూనైటెడ్ ఫ్రంట్ 258 ఓట్లతో గెలుపొందింది. వైఎస్సార్ సీపీకి 228 ఓట్లు రాగా, టీడీపీకి చెందిన టీఎన్‌టీయూసీ 220 ఓట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో కూటమి పార్టీలయిన టీడీపీ, జనసేన విడివిడిగా పోటీచేయడం చర్చనీయాంశమైంది.ఓట్ల శాతంలో ఏపీలో మూడో స్థానంలో ఉండే జనసేన పార్టీ ఈసారి సంచలనం సృష్టించింది. కార్మిక సంఘాల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ, టీడీపీని వెనక్కి నెట్టి మరీ ఘన విజయం సాధించింది. క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ బలోపేతం అవుతుంది అనడానికి ఇది నిదర్శనమంటూ ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్లు కార్మిక సంఘాల ఎన్నికల్లో జనసేన ఫ్రంట్ ఘన విజయం సాధించి, సంచలనం సృష్టించింది.రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్లు కార్మిక సంఘాల ఎన్నికల్లో త్రిముఖ ఫోరు జరిగింది. జనసేన ఫ్రంట్, వైసీపీ కూటమి, టీడీపీ మూడు పార్టీలు ఈ ఎన్నికల్లో పోటీచేశాయి. జనసేన, ఏఐటీయూసీ, ఎఫ్ఐటీయూ యునైటెడ్ ఫ్రంట్ ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించి ఘన విజయం సాధించింది. ఈ పోటీల్లో కూటమి పార్టీలు విడివిడిగా పోటీ చేయడం ఆసక్తికరంగా మారింది.ఈ ఎన్నికల్లో జనసేన, ఏఐటీయూసీ, ఎఫ్ఐటీయూ యునైటెడ్ ఫ్రంట్ 258 ఓట్లతో గెలుపొందింది. వైఎస్సార్ సీపీ కూటమి 228 ఓట్లతో రెండో స్థానంలో ఉండగా, టీడీపీకి చెందిన టీఎన్‌టీయూసీ 220 ఓట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఈ విజయం అనంతరం జనసేన పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. తొలి విజయం సాధించామంటూ ఆనందం వ్యక్తం చేశారు. తాము ఒంటరిగా కూడా పోటీ చేసి విజయం సాధించగలమని నిరూపించామంటూ జనసేన నాయకులు ఆ పార్టీ జెండాలతో సెలబ్రేషన్స్‌లో మునిగిపోయారు.ఈ కార్మిక సంఘాల ఎన్నికల్లో విజేతలు నిలిచిన జనసేన ఫ్రంట్ నాయకులకు రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అభినందనలు తెలిపారు. అయితే, కూటమి పార్టీ నాయకులు ఇలా విడివిడిగా పోటీ చేయడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమితో 2024 ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించగా.. ఇప్పుడు కార్మిక సంఘాల ఎన్నికల్లో ఇలా ఎవరికి వారు పోటీ చేయడం ఆసక్తికరంగా మారింది. త్వరలోనే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. అందులో కూడా ఇలానే విడివిడిగా పోటీ చేస్తారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఆస్పత్రిలో వ్యక్తి జేబులో నగదు చోరీ

**హైదరాబాద్ :** అపోలో ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన ఓ వ్యక్తి జేబులో నుంచి రూ.46,500 నగదు చోరీకి గురైన ఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టోలిచౌకి పారామౌంట్ కాలనీకి చెందిన ఉస్మాన్ (45) ఈ నెల 27న అపోలో ఆస్పత్రికి వెళ్లారు. బిల్లింగ్ కౌంటర్ వద్ద వేచి ఉన్న సమయంలో గుర్తుతెలియని మహిళలు అతని జేబులో ఉన్న రూ.46,500 నగదును చాకచక్యంగా అపహరించారు. విషయం గుర్తించిన బాధితుడు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రంగనాథ్ కు మద్దతుగా రేవంత్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర రూపురేఖలను మారుస్తామని.. చెరువులు, ఆక్రమణలను ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హైడ్రా ను తెరపైకి తెచ్చింది. అయితే ఇప్పుడిది రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. హైడ్రాను సీఎం రేవంత్ రెడ్డి తన 'బ్రెయిన్ చైల్డ్'గా భావిస్తుంటారు. అందుకే హైడ్రా కమిషనర్‌గా సమర్థుడిగా పేరొందిన ఐపీఎస్ అధికారి రంగనాథ్‌ను నియమించి, అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. అయితే, ఇటీవల హైకోర్టు రంగనాథ్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని, ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని ఆదేశించడంతో ఈ ఉదంతం ఒక్కసారిగా కీలక మలుపు తిరిగింది.హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడినట్లే కనిపించినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఈ అంశంలో అంగుళం కూడా వెనక్కి తగ్గడానికి సిద్ధంగా లేరు. ఎలాగైనా రంగనాథ్‌నే అదే పదవిలో కొనసాగించాలనే దిశగా కాంగ్రెస్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దిగింది. అధికారుల నియామకం, బదిలీలు అనేది సంపూర్ణంగా ప్రభుత్వం పరిధిలోని అంశమని, ఇందులో కోర్టు జోక్యం సరికాదనే బలమైన వాదనను వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయ నిపుణులతో వరుస సమావేశాలు నిర్వహించి లీగల్ ఆప్షన్లను పరిశీలించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి రాగానే దీనిపై తుది సమీక్ష నిర్వహించి, హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు పక్కా ప్రణాళికలు రచిస్తున్నారు. కోర్టు ఆదేశాలపై స్టే తెచ్చుకోవడమే కాకుండా, రంగనాథ్ బాధ్యతలను యథాతథంగా కొనసాగించేలా న్యాయపోరాటం చేయాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది.రాజకీయ కోణంలో చూస్తే, హైడ్రా అనేది కేవలం ఒక ప్రభుత్వ విభాగానికో లేదా ఆక్రమణల తొలగింపుకో పరిమితమైన అంశం కాదు. ఇది రేవంత్ రెడ్డి పొలిటికల్ ఇమేజ్‌తో నేరుగా ముడిపడి ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి అత్యంత ఆవేశంగా, పట్టుదలతో ముందుకు తీసుకెళ్లిన ప్రాజెక్ట్ హైడ్రా. ఇప్పుడు కోర్టు ఉత్తర్వుల కారణంగా వెనకడుగు వేస్తే, అది ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బీజేపీలకు పెద్ద ఆయుధంగా మారుతుంది. అధికారుల నియామకంలో కోర్టుల ఆదేశాలకు తలొగ్గితే, భవిష్యత్తులో పరిపాలనాపరమైన నిర్ణయాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## బిజినెస్

### దేశ సరిహద్దు జిల్లాల బ్యాంకులకు ఆర్‌బీఐ కీలక ఆదేశాలు



దేశంలో నకిలీ కరెన్సీ చలామణిని అరికట్టేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. పొరుగు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న జిల్లాల్లోని అన్ని బ్యాంకు శాఖల్లో నోట్ల ప్రామాణికతను పరిశీలించే (అథెంటికేషన్), వేరుచేసే (సార్టింగ్) యంత్రాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. నకిలీ నోట్లను గుర్తించడంలో కొన్ని బ్యాంకుల పనితీరు సంతృప్తికరంగా లేదని గమనించిన ఆర్‌బీఐ, ఈ మేరకు నూతన సర్క్యులర్‌ను విడుదల చేసింది. బ్యాంకులకు వచ్చే ప్రతి నోటు ప్రామాణికతను యంత్రాల ద్వారా విధిగా నిర్ధారించుకోవాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఒకవేళ నకిలీ నోటును గుర్తిస్తే, దాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగదారుడికి తిరిగి ఇవ్వకూడదని లేదా బ్యాంకులోనే ధ్వంసం చేయకూడదని తేల్చిచెప్పింది. గుర్తించిన నకిలీ నోట్ల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులకు నివేదించాలని సూచించింది. ఈ నిబంధనల అమలులో భాగంగా, బ్యాంకుల్లో నగదు లావాదేవీలు నిర్వహించే ప్రతి ఉద్యోగికి అసలు నోట్ల భద్రతా ఫీచర్లపై సమగ్ర శిక్షణ ఇవ్వాలని ఆర్‌బీఐ ఆదేశించింది. ఈ శిక్షణ ప్రక్రియను 2026 అక్టోబర్ 31 నాటికి పూర్తి చేయాలని గడువు విధించింది. నకిలీ నోట్లపై నిఘా ఉంచేందుకు ఏర్పాటు చేసిన 'ఫోర్జ్ నోట్ విజిలెన్స్' (ఎఫ్ఎన్‌వీ) సెల్స్ ద్వారా డేటాను విశ్లేషించి, నకిలీ కరెన్సీ ఎక్కువగా చలామణి అవుతున్న ప్రాంతాలను (హాట్‌స్పాట్‌లు) గుర్తించాలని పేర్కొంది. బ్యాంకులో ఎవరైనా నకిలీ నోటు అందజేస్తే, దానిపై స్టాంప్ వేసి, సదరు వ్యక్తికి నిర్దేశిత నమూనాలో రసీదు ఇవ్వాలని ఆర్‌బీఐ తెలిపింది. ఈ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని బ్యాంకు శాఖల్లో వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. ఈ పటిష్ట చర్యల ద్వారా నకిలీ కరెన్సీని గుర్తించి, నివేదించే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆర్‌బీఐ లక్ష్యంగా పెట్టుకుంది.

### ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులకు రివార్డుగా నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్

ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్.. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌తో జట్టు కట్టింది. తన ప్లస్ లాయల్టీ మెంబర్లకు నెట్‌ఫ్లిక్స్ మొబైల్‌ప్లాన్‌ను ఉచితంగా అందించనుంది. నెలవారీ షాపింగ్ ఆధారంగా ఈ రివార్డును ఇవ్వనుంది. ఆగస్టు 1 నుంచి కొత్త రివార్డు ప్రోగ్రామ్‌ను ప్రారంభించనుంది. ఒక క్యాలెండర్ నెలలో నాలుగు సార్లు రూ.299, లేదా అంతకంటే ఎక్కువ మొత్తం షాపింగ్ చేసిన వినియోగదారులకు ఈ మొబైల్ ప్లాన్ ఉచితంగా లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో ఆర్డర్లకు ఇది వర్తిస్తుంది. నాలుగో ఆర్డర్ పూర్తయిన నాటి నుంచి 30 రోజుల పాటు మొబైల్ ప్లాన్ చెల్లుబాటు అవుతుంది. ఆ తదుపరి నెల కూడా నిర్ణీత ఆర్డర్ల విలువ దాటగానే నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయొచ్చు. ప్రతి నెలా 4 ఆర్డర్లు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రయోజనాన్ని ఉచితంగా కొనసాగించొచ్చు. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు కానివారూ ఈ ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందుకోసం 12 నెలల వ్యవధిలో 15 ఆర్డర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడే ప్లస్ మెంబర్‌షిప్‌కి అర్హత సాధిస్తారు. అయితే, మొబైల్ ప్లాన్‌లో ఒక మొబైల్/టాబ్లెట్‌లో ఏదో ఒకదాంట్లో మాత్రమే చూసేందుకు వీలవుతుంది.

# ఒక్కరోజులో రూ.39 లక్షల కోట్లు..

# మైక్రోసాఫ్ట్ సంచలనం!



టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ షేర్ మార్కెట్లో సరికొత్త రికార్డు సృష్టించింది. కంపెనీ షేర్లు ఒక్క ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 15.5 శాతం దూసుకెళ్లడంతో.. మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ దాదాపు 450 బిలియన్ డాలర్లు (సుమారు రూ.39 లక్షల కోట్లు) పెరిగింది. ఒకే రోజులో ఏ లిస్టెడ్ కంపెనీ సాధించని స్థాయిలో మార్కెట్ క్యాపిటలైజేషన్ పెరగడం ఇదే తొలిసారి. గతంలో ఎన్విడియా నెలకొల్పిన సుమారు 441 బిలియన్ డాలర్ల రికార్డును మైక్రోసాఫ్ట్ అధిగమించింది. మైక్రోసాఫ్ట్ షేర్లలో ఈ భారీ ర్యాలీకి ప్రధాన కారణం కంపెనీ ప్రకటించిన బలమైన త్రైమాసిక ఫలితాలే. జూన్‌తో ముగిసిన 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 18 శాతం పెరిగి 90 బిలియన్ డాలర్లకు చేరింది. ముఖ్యంగా క్లౌడ్ విభాగం 'అజూర్' అంచనాలను మించి వృద్ధిని నమోదు చేయడం ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచింది.

**అజూర్ వృద్ధి 43 శాతం**

మైక్రోసాఫ్ట్‌కు కీలక ఆదాయ వనరుగా మారిన అజూర్ క్లౌడ్ సేవల ఆదాయం నాలుగో త్రైమాసికంలో ఏడాది ప్రాతిపదికన 43 శాతం పెరిగింది. ఇది మార్కెట్ అంచనాలను అధిగమించింది. అంతేకాదు, వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో అజూర్ వృద్ధి దాదాపు 45 శాతంగా ఉండొచ్చని కంపెనీ అంచనా వేసింది. దీంతో కృత్రిమ మేధ (ఏఐ) సేవలకు సంస్థలు భారీగా ఖర్చు చేయడం కొనసాగిస్తున్నాయనే సంకేతం ఇన్వెస్టర్లకు లభించింది. మరో కీలక మైలురాయిగా.. అజూర్ వార్షిక ఆదాయం తొలిసారిగా 100 బిలియన్ డాలర్లను దాటింది. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ మొత్తం వార్షిక ఆదాయం కూడా 200 బిలియన్ డాలర్ల స్థాయిని అధిగమించింది. దీంతో కంపెనీ భారీగా చేస్తున్న డేటా సెంటర్లు, చిప్‌లు, ఏఐ మౌలిక సదుపాయాల పెట్టుబడులు కేవలం ఖర్చులుగానే మిగలకుండా ఆదాయాన్ని సృష్టిస్తున్నాయనే అభిప్రాయం బలపడింది. జూలై 30న ర్యాలీ అనంతరం మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ సుమారు 3.35 ట్రిలియన్ డాలర్లకు చేరింది. తాజా మార్కెట్ డేటా ప్రకారం ఎన్విడియా సుమారు 5 ట్రిలియన్ డాలర్లకు పైగా మార్కెట్ విలువతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## మా ఏఐ మోడల్.. 3 కంపెనీలను హ్యాక్ చేసింది




క్లాడ్ చాట్‌బాట్ సృష్టికర్త, ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఆంత్రోపిక్ సంచలన విషయాన్ని బయటపెట్టింది. టెస్టింగ్ దశలో ఉన్న తమ ఏఐ మోడళ్లు పొరపాటున మూడు ఇతర కంపెనీల నెట్‌వర్క్‌లలోకి ప్రవేశించి హ్యాక్ చేశాయని ప్రకటించింది. తమ ఏఐ వ్యవస్థ ఇంకో ఏఐ కంపెనీ మోడల్‌ను హ్యాక్ చేసిందని చాట్‌జీపీటీ రూపకర్త ఓపెన్‌ఏఐ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో.. తాము కూడా అప్రమత్తమై సైబర్‌సెక్యూరిటీ సమీక్ష చేపట్టినట్లు తెలిపింది. రికార్డులు పరిశీలిస్తుండగా.. ఈ ఏడాది ప్రారంభంలో హ్యాకింగ్ జరిగినట్లు గుర్తించామంది. హ్యాకింగ్ వల్ల ప్రభావితమైన సంస్థలను తాము ఇప్పటికే సంప్రదించామని ఆంత్రోపిక్ వెల్లడించింది. అయితే వాటి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఆయా సంస్థలు బలహీనమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం వల్ల వాటి మౌలిక సదుపాయాలను క్లాడ్ దెబ్బతీసిందని పేర్కొంది. ఇది దురుద్దేశంతో చేసిన పని కాదని.. ఒక మోడల్ సామర్థ్యం ఏమిటో తెలియాలంటే దానిని విడుదల చేయడానికి ముందు భద్రతా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. ఆ సమయంలో అనుకోకుండా ఈ సైబర్ భద్రత ఘటన చోటుచేసుకున్నట్లు వివరించింది. దీంతో అత్యాధునిక ఏఐ మోడళ్లతో సైబర్ భద్రతకు సవాళ్లు ఏర్పడవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# చీఫ్ సెలెక్టర్ రేసులో అశ్విన్..

# వరల్డ్‌కప్ ముందే బాధ్యతలు చేపట్టేనా!

వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ కంటే ముందు చీఫ్ సెలెక్టర్‌గా సేవలందిస్తున్న అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియనుంది. సెప్టెంబర్‌తో అగార్కర్ కాలపరిమితి పూర్తి కానున్నందున తదుపరి ప్రధాన సెలెక్టర్ ఎవరు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అశావహులు చాలామందే ఉన్నప్పటికీ మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ రేసులో అందరికంటే ముందున్నాడనే కథనాలు వస్తున్నాయి. బీసీసీఐ కూడా అగార్కర్ స్థానంలో మాజీ ఆఫ్ స్పిన్నరైన యశ్‌కు బాధ్యతలు అప్పగించనుందనే వార్తలు నెట్టింట వైరలవుతున్నాయి. సీనియర్లను పక్కన పెట్టేసి.. కుర్రాళ్లకు పెద్దపీట వేయడంతో పాటు స్క్వాడ్ ఎంపిక కూడా అస్సలు బాగుండడం లేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్. ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ గడ్డపై టీ20 సిరీస్ ఓటమితో హెడ్‌కోచ్ గౌతం గంభీర్, ప్రధాన సెలెక్టర్ అగార్కర్ పనితీరపై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో, పదవీకాలం ముగింపు దశలో ఉన్న గవార్కర్‌ను పొడిగిస్తారా? లేదా? అనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా.. అప్పుడే అగార్కర్ వారసుడు ఎవరు? అనే చర్చ మొదలైంది. ఎందుకంటే.. మరో నెల రోజుల్లో(సెప్టెంబర్) చీఫ్ సెలెక్టర్‌గా అగార్కర్ పదవీకాలం ముగియనుంది. దాంతో, కాబోయే ప్రధాన సెలెక్టర్ ఎవరు? పోటీలో ఎవరెవరు ఉన్నారు? అనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.



అగార్కర్ అనంతరం మాజీ ఆటగాడు రవించంద్రన్ అశ్విన్ ప్రధాన సెలెక్టర్ పదవిని చేపట్టే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే వన్డే ప్రపంచకప్ 2027 ముందే అశ్విన్ నియామకం జరుగుతుందని ఆన్‌లైన్‌లో కథనాలు వస్తున్నాయి. దాంతో.. ఒక్కసారిగా అశ్విన్ ఎక్స్‌లో ట్రెండ్ అవుతున్నాడు. రిటైర్మెంట్ అనంతరం సొంత యూట్యూబ్ ఛానెల్లో క్రికెట్ విశ్లేషణలు చేస్తున్న స్పిన్ దిగ్గజం మాత్రం ఈ వైరల్ వార్తలపై స్పందించలేదు. బీసీసీఐ సైతం అగార్కర్ మార్పుపై ఎలాంటి ప్రకటన ఇంకా చేయలేదు.

### భారత్‌కు తొలిసారి విచ్చేస్తున్న బ్రెజిల్.. కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్..!



సాకర్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఊహించినట్టుగానే బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టు భారత పర్యటన ఖరారైంది. ఆ దేశ సీనియర్ టీమ్ మొట్టమొదటిసారి ఇండియాకు రానుంది. ఫుట్‌బాల్‌ను అమితంగా ఇష్టపడే కోల్‌కతావాసులను అలరించేందుకు సాల్ట్ లేక్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది బ్రెజిల్ జట్టు. అక్టోబర్‌లో బ్లూ టైగర్స్‌తో ఈ మ్యాచ్ విషయాన్ని శుక్రవారం బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య అధికారికంగా వెల్లడించింది. ఫిఫా వరల్డ్‌కప్ జోష్ ముగిసినా.. భారత్‌లో మళ్లీ ఫుట్‌బాల్ సందడి మొదలవ్వనుంది. మేటి జట్లలో ఒకటైన బ్రెజిల్ అక్టోబర్‌లో ఇండియాకు వస్తోంది. భారత జట్టుతో మ్యాచ్ కోసం ఆ దేశ సీనియర్ జట్టు రావడం ఖరారైందని బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య వెల్లడించింది. ఫుట్‌బాల్ అంటే పడిచచ్చే జనమున్న కోల్‌కతాలో అక్టోబర్ 3వ తేదీన బ్లూ టైగర్స్‌ను బ్రెజిల్ ఢీకొట్టనుంది. 'ది గోట్ ఇండియా టూర్' పర్యటనలో లియోనల్ మెస్సీ బృందం అభిమానులతో మమేకమైన సాల్ట్ లేక్ మైదానంలో ఈ మ్యాచ్ జరుగనుంది. 'బ్రెజిల్ జాతీయ జట్టు షెడ్యూల్ కొనసాగుతోంది. ఆస్ట్రేలియాతో ఫ్రెండ్లీ మ్యాచ్ అనంతరం మా తర్వాతి అడుగు భారత్‌లో. మా ఫుట్‌బాల్ చరిత్రలో అదొక మరపురాని అధ్యాయం కానుంది. అక్టోబర్ 3వ తేదీన భారత గడ్డపై బ్రెజిల్ టీమ్ మొట్టమొదటి మ్యాచ్ ఆడనుంది. ఇందుకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియం వేదిక కానుంది. ఏళ్ల తరబడి బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టుకు భారీగా అభిమానులున్న కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడడం చాలా ప్రత్యేకం కానుంది. ఈ పర్యటన కోసం మేము ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాం. మిమ్మల్ని కోల్‌కతాలో కలుస్తాం' అని సీబీఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొంది. నెయ్‌మర్ సారథ్యంలోని బ్రెజిల్ ఫిఫా వరల్డ్‌కప్ 2026లో నాకౌట్ దశలోనే వెనుదిరిగిన విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

### శతక్కొట్టిన లంక బ్యాటర్.. చిత్తుగా ఓడిన పాకిస్తాన్




సొంతగడ్డపై శ్రీలంక మహిళల జట్టు గర్జించింది. దంబుల్లా వేదికగా జరిగిన తొలి టీ20లో శ్రీలంక ఓపెనర్ ఇమేషా దులాని (64 బంతుల్లో 101 నాటౌట్) అజేయ సెంచరీ చేయడంతో పాకిస్తాన్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. ఇమేషాకు తోడుగా కెప్టెన్ చమేరి ఆటపట్టు (22 బంతుల్లో 39) రాణించడంతో పాక్ విధించిన 177 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. పాక్ బౌలర్లలో నష్రా సంధు 2 వికెట్లు తీసింది. కాగా తన టీ20 కెరీర్‌లో తొలి సెంచరీ సాధించి ఇమేషా దులాని లంక తరఫున టీ20 క్రికెట్‌లో సెంచరీ సాధించిన రెండో మహిళా క్రికెటర్‌గా నిలిచింది. ఇంతకముందు 2024లో మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో చమేరి ఆటపట్టు (119 నాటౌట్) లంక తరఫున శతక్కొట్టిన తొలి వుమెన్ బ్యాటర్‌గా నిలిచింది. సమరవిక్రమ (86 నాటౌట్, 2024లో ఐర్లాండ్‌పై) మూడో స్థానంలో ఉంది. అంతకముందు తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ వుమెన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. ఓపెనర్లు షావాల్ జుల్ఫికర్ (41 బంతుల్లో 63) అర్ధసెంచరీ చేయగా, మునీబా అలీ (24 బంతుల్లో 42) రాణించింది. ఎమన్ నసీర్ (21), అయేషా జఫర్ (17) పర్వాలేదనిపించారు. లంక బౌలర్లలో కవిషా దిల్హారి 2 వికెట్లు తీయగా, కాయా కవింది, సుగందిక, చమోడి ప్రబోద తలా ఒక వికెట్ తీశారు. ఇరుజట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ ఆదివారం జరగనుంది.



## త్రేత యుగంలో డిజైనర్ బ్లౌజ్‌లు,,


## ‘రామాయణం’ ట్రైలర్‌పై సోషల్ మీడియాలో చర్చ!

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం ‘రామాయణం’ ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేత యుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేత యుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బ్లౌజ్, స్ట్రైట్ హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేత యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక లారా దత్తా లుక్ చూస్తుంటే రామాయణంలా కాకుండా, ఏవో ఏక్తా కపూర్ టీవీ సీరియల్ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా ఉందని మరికొందరు కామెంట్ చేశారు. ఇక సినిమా మేకర్స్ తీసుకున్న ఈ సృజనాత్మక స్వేచ్ఛ, కాస్ట్యూమ్ డిజైన్ పై వస్తున్న విమర్శలపై చిత్ర యూనిట్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి! మహర్షి వాల్మీకి రామాయణం, తులసీదాస్ రామచరితమానస్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రణబీర్ కపూర్, యశ్, సాయి పల్లవి, రవి దూబే, అరుణ్ గోవిల్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా 2026 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# అభిమానులకు అప్‌డేట్..
# కార్తీ ‘సర్దార్ 2’ టీజర్ లాంచ్‌కి టైం ఫిక్స్!

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ చిత్రం ‘సర్దార్ 2’పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో గ్లామరస్ బ్యూటీ మాళవిక మోహనన్ కథానాయకిగా నటిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఎప్పటికప్పుడు ఆసక్తికరమైన అప్‌డేట్స్ ఇస్తూ ప్రేక్షకుల్లో హైప్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ ట్రీట్ రాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ క్రమంలోనే హీరో కార్తీ తాజాగా ఒక పవర్–ప్యాక్డ్ కొత్త పోస్టర్‌ను తన సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పారు. ‘సర్దార్ 2’ సినిమా టీజర్‌ను నేడు శుక్రవారం సాయంత్రం సరిగ్గా 7 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ఆయన కన్ఫర్మ్ చేశారు. దీంతో కోలీవుడ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని కార్తీ అభిమానులు ఈ హై–వోల్టేజ్ టీజర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి పార్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ కావడంతో, ఈ సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ చిత్రంలో టాలెంటెడ్ నటుడు ఎస్.జె. సూర్య పవర్‌ఫుల్ విలన్ పాత్రలో నటిస్తుండటం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. ఇక మొదటి భాగానికి అద్భుతమైన నేపథ్య సంగీతం అందించిన సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సీఎస్, ఈసారి కూడా తన మ్యూజిక్‌తో అదరగొట్టడానికి సిద్ధమయ్యారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ఈ సినిమాను సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా అత్యంత గ్రాండ్‌గా పాన్ ఇండియా లెవెల్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నేడు రాబోతున్న టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను రెట్టింపు చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.





## ఎంఎస్ రాజు ‘అగాధ’ ట్రైలర్‌కు డేట్ ఫిక్స్..

## ఆధ్యాత్మిక థ్రిల్లర్‌పై అంచనాలు పెంచుతున్న మేకర్స్!

సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ‘అగాధ’. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన వివరాల ప్రకారం ఆగస్టు 3, 2026 మధ్యాహ్నం 12 గంటలకు ‘అగాధ’ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ పతాకం బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన ‘అగాధ’ చిత్రం ఆగస్టు 14, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుండటంతో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ట్రైలర్ విడుదల అనంతరం మరింత దూకుడుగా ప్రమోషన్స్ నిర్వహించనుంది. మిస్టరీ, ఆధ్యాత్మికత, థ్రిల్లింగ్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన ఈ చిత్రం ఎంఎస్ రాజుకు దర్శకుడిగా మరో విజయాన్ని అందిస్తుందా అనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.

# షూటింగ్‌లో రష్మిక మందన్నాకు గాయం.. వైద్యుల సూచనలు ఇవే..!




టాలీవుడ్‌ను గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే పలువురు హీరోలు అనుకోకుండా ఆస్పత్రి పాలవ్వగా.. స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా సైతం గాయపడింది. ‘మైసా’, ‘రణబాలి’ చిత్రాలతో బిజీగా ఉన్న రష్మిక షూటింగ్‌లో యాక్షన్, నృత్య సన్నివేశాలు తెరకెస్తుండగా తీవ్రంగా గాయపడింది. సత్వరం చికిత్స అందించి.. ఆమెకు పూర్తిగా ఆరు వారాలు విశ్రాంతి సూచించారు డాక్టర్లు. దాంతో, తెలుగింటి కోడలు కొన్ని వారాలు షూటింగ్‌కు దూరం కానుంది. ‘గీతగోవిందం’, ‘పుష్ప’, ‘గర్ల్‌ఫ్రెండ్’ ఫేమ్ రష్మిక మందన్నా షూటింగ్ సమయంలో గాయపడింది. మైసా, రణబాలి చిత్రాల కోసం కష్టమైన యాక్షన్, నృత్య సన్నివేశాలు తీస్తుండగా రష్మిక గాయపడింది. దాంతో, వెంటనే ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లారు. రష్మికను పరీక్షించిన వైద్యులు గాయం తీవ్రత పెద్దదేనని, కనీసం ఆరువారాలు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

## ‘బట్వారా 1947’ పోస్టర్ వైరల్..

### కనికా కపూర్‌ను చూసి కియారా అద్వానీ అనుకున్న నెటిజన్లు!



బాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ‘బట్వారా 1947’ సినిమా విడుదలకు ముందే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సన్నీ డియోల్ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన ఓ క్యారెక్టర్ పోస్టర్ ఇప్పుడు నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నటి కనికా కపూర్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫ్లోరల్ సూట్, లైట్ బ్రౌన్ దుపట్టాతో ఎలాంటి గ్లామర్ హంగులు లేకుండా సింపుల్ లుక్‌లో కనిపించిన కనికాను చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అయ్యారు. పోస్టర్‌లో ఆమె రూపం బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీని పోలి ఉండటంతో సోషల్ మీడియాలో పోలికలపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. “ఇది కనికా కపూర్ కాదు.. కియారా అద్వానీయే కదా?”, “పోస్టర్‌లో కియారా పేరు ఎందుకు లేదు?”, “ఏఐతో పోస్టర్ డిజైన్ చేశారా?” అంటూ పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం లైటింగ్, మేకప్, ఫోటో ఎడిటింగ్ కారణంగానే ఈ పోలికలు వచ్చాయని అభిప్రాయపడుతున్నారు. ఈ పోస్టర్ వైరల్ కావడంతో కనికా కపూర్ కూడా సరదాగా స్పందించారు. సోషల్ మీడియాలో తనను కియారా అద్వానీతో పోలుస్తూ వచ్చిన ఓ కామెంట్‌కు ఆమె నవ్వుతున్న ఎమోజీతో రిప్లై ఇచ్చారు. దీంతో ఈ చర్చకు మరింత ఊపు వచ్చింది. అయితే కనికా కపూర్ ఇతర ఫొటోలను పరిశీలిస్తే ఆమెకు కియారా అద్వానీతో పెద్దగా పోలికలు కనిపించవని అభిమానులు చెబుతున్నారు. ఈ ఒక్క పోస్టర్‌లో మాత్రమే కెమెరా యాంగిల్, లైటింగ్, మేకప్ కారణంగా ఇద్దరి రూపాల్లో సారూప్యత కనిపించిందని అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీకి చెందిన కనికా కపూర్ ‘బట్వారా 1947’ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. అంతకుముందు ‘ఏక్ దుజే కే వాస్తే 2’ వంటి టెలివిజన్ సీరియల్స్, పలు వెబ్ సిరీస్‌లు, మోడలింగ్ రంగంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. పలు బ్యూటీ పేజెంట్లలో విజేతగా నిలిచిన ఆమె చిన్నప్పటి నుంచే నటిగా రాణించాలని కలలు కనగా, ఇప్పుడు భారీ బాలీవుడ్ ప్రాజెక్ట్‌తో సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967